క్లుప్తంగా

వైఎస్సార్‌టీపీ మహిళా ప్రధాన కార్యదర్శిగా స్వర్ణలత



నియామక పత్రం అందజేస్తున్న సుధీర్‌బాబు

నేలకొండపల్లి: వైఎస్సార్‌టీపీ మహిళా విభాగం పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కె.స్వర్ణలత నియమితులయ్యారు. ఈ మేరకు మండలంలోని నాచేపల్లికి చెందిన ఆమెకు గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలస్యం రవితో పాటు నాయకులు గుగులోత్ రూప్లానాయక్, రేల నరసింహారెడ్డి, భద్రయ్య, ఆరీఫ్, మస్తాన్, రాంబాబునాయక్, జి.నాగేశ్వరరావు, కోటి, ప్రసాద్ పాల్గొన్నారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండలం పండితాపురంలో ఇటీవల మృతి చెందిన మేకల మల్లికార్జున్‌తో పాటు పలువురి కుటుంబాలను డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య గురువారం వేర్వేరుగా పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మూడ్ దుర్గా జ్యోతికృష్ణప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, పగడాల నాగరాజు, చిత్తారు సింహాద్రి, బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని దోచుకునేందుకు ఎత్తుగడ

నేలకొండపల్లి: తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ప్రతి ఒక్కరూ ఆదరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ కోరారు. మండలంలోని రాయగూడెంలో ప్రజాగోష-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌తో దేశాన్ని దోచుకునేందుకు కేసీఆర్ ఎత్తుగడ వేస్తున్నారన్నారు. కేసీఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డుపెట్టుకుని సంపద మొత్తాన్ని దోచుకున్నట్లు ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. కోటి హనుమంతరావు, వెంకటేశ్వర్లు, సూరేపల్లి జ్ఞానరత్నం, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మందిర వార్షికోత్సవాలు

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి గ్రామంలో కొలువు తీరిన శ్రీఅవధూతేంద్ర సరస్వతి స్వామి వారి 28వ మందిర వార్షికోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అవధూతేంద్ర సరస్వతి స్వామి సీతారామ రాధాకృష్ణులకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏడు రోజుల పాటు జరిగే అఖండ హరే రామనామ సంకీర్తన సప్తహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను భక్త మండలి అధ్యక్షుడు గొట్టిపర్తి శివాజీ, ముదిగొండ సర్వ లక్ష్మి, కేసగాని వెంకటేశ్వర్లు ప్రారంభించగా, నాగభూషణరావు, సైదులు, హనుమంతరావు, సాంబ, నాగయ్య, భాగ్యమ్మ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

ఖమ్మంరూరల్: మండలంలోని ఆరెంపుల వద్ద గురువారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాయల్యాయి. అదే విధంగా పల్లెగూడెం వద్ద సాగర్ కాల్వ కట్టపై రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కారు ఢీ కొట్టడంతో మహిళకు..

మండలంలోని పెదతండా బస్టాప్ వద్ద పెద తండాకు చెందిన గుగులోత్ బుజ్జిని కారు బలంగా ఢీకొట్టిన ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. కూలీ పనులకు వెళ్లి సాయంత్రం వచ్చిన ఆమె ఆటో దిగుతుండగా అతి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవంగా గాయపడిన బుజ్జిని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	వారసుడు
సాయిరాం	ఆన్ట్ మ్యాన్ (తెలుగు)
ఆదిత్య	ఆన్ట్ మ్యాన్(ఇంగ్లిష్)
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	అమిఘోస్

\- ఖమ్మం గాంధీచౌక్

పరీక్షలకు సన్నద్ధం..

ఎస్సెస్సీ విద్యార్థులకు సిలబస్ పూర్తి

- ప్రత్యేక తరగతుల్లో రివిజన్‌పై దృష్టి
- ప్రభుత్వ పాఠశాలల్లో మొదలైన అల్పాహారం



ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో హాజరు శాతం పెంపు.. ఆ తర్వాత నామమాత్రంగా ఉన్న ఫలితాల పెంపునకు కృషి చేయగా ఈసారి ఫలితాల పెంపుతో పాటు విద్యార్థుల నైపుణ్యాల పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యాశాఖ సూచనల మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ చివరి వారం, జనవరి మొదటి వారంకల్లా పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తయింది. ఈ నేపథ్యాన రివిజన్‌పై ఉపాధ్యాయులు దృష్టి సారించారు.

నగరంలో ఇరవై స్కూళ్లు..

ఖమ్మం నగరంలో 20 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 972 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. ఆయా పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు కసరత్తు మొదలుపెట్టారు. అయితే, ఫలితాలు సాధించడమే కాక ప్రతీ విద్యార్థి సబ్జెక్ట్‌పై పట్టు సాధించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సిద్ధం ఇలా..

సుమారు నెలన్నర రోజులుగా పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక ఈ నెల 22 నుంచి 28 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పరీక్షల్లో విద్యార్థుల మార్కుల ఆధారంగా ఎవరెవరు ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో గుర్తించి మరింత తర్ఫీదు ఇవ్వనున్నారు. ఎలాగైనా ఈసారి విద్యార్థులందరూ ప్రతీ సబ్జెక్ట్‌పై అవగాహన పెంపొందించుకునేలా కార్యాచరణ రూపొందించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం నుంచి అల్పాహారం కూడా ప్రారంభించడంతో శ్రద్ధగా చదువుకుంటారని చెబుతున్నారు.

శ్రద్ధగా చదువుకుంటున్నాం..



మాకు సిలబస్ సకాలంలో పూర్తి కావటంతో రివిజన్ మొదలుపెట్టారు. పరీక్షలు ఎప్పుడు నిర్వహించినా అత్యధిక మార్కులు సాధించేలా రాసేందుకు మేం సిద్ధమవుతున్నాం. మార్చిలో వార్షిక పరీక్షలు, ఈనెల 22నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో రెండింటికి ప్రిపేర్ చేయిస్తున్నారు. ప్రతీ సబ్జెక్ట్ శ్రద్ధగా చదువుతూ ఉపాధ్యాయులతో సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాం.

– రాచకొండ హర్షిణి, ఎన్నెస్పీ కాలనీ పాఠశాల, ఖమ్మం

నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా..



ఈ ఏడాది నూరు శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నాం. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ప్రణాళికాయుతంగా బోధన చేపట్టాం. అలాగే, సిలబస్ పూర్తికావడంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. రోజుకొక సబ్జెక్టు టీచర్ ఈ తరగతులను పర్యవేక్షిస్తూ విద్యార్థులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అల్పాహారానికి సైతం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

– శంకర్‌రావు, హెచ్‌ఎం, ఎన్నెస్పీ కాలనీ పాఠశాల

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలాయపాలెం: బాలాజీనగర్‌తండాలో కంటివెలుగు శిబిరం

కూసుమంచి: మండలంలోని పెరికసింగారం గ్రామంలో తెలంగాణా కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరికి దృష్టి సమస్యలు ఉండకూడదని ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు మోదుగు వీరభద్రం పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని బాలాజీనగర్ తండాలో కంటివెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ బోడ మంగీలాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ రాజేశ్వరి, డాక్టర్ రామారావు, సర్పంచ్ మాలోత్ భారతి, ఎంపీటీసీ శాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో 'కంటి వెలుగు' నిర్వహించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ కోరారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మట్లాడారు. కంటిచూపు సమస్యతో ఎవరికీ చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం చొరవ తీసుకుని కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. గతంలో పాఠశాలలో విద్యార్థులకు సాధారణ కంటి పరీక్షలు నిర్వహించే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.లోకేష్, బిట్టు, లింగరాజ్, చందులాల్, వెంకటేష్ గోపి రాము పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం



కలెక్టర్‌కు శాలువా కప్పి ఆహ్వానిస్తున్న ఆలయ ఈఓ రామకోటేశ్వరరావు తదితరులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవానికి కలెక్టర్ వీపీ గౌతమ్‌ను సతీసమేతంగా ఆహ్వానిస్తూ ఆలయ కమిటీ తరఫున కార్య నిర్వహణాధికారి చుండూరి రామకోటేశ్వరరావు ఆహ్వాన పత్రిక గురువారం అందించారు. అర్చకులు దాములూరి కృష్ణశర్మ, కమిటీ సభ్యులు కేశగాని రవిలతో కలిసి కలెక్టర్‌కు శాలువాను కప్పి కార్యక్రమానికి ఆహ్వానించారు.

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

కామేపల్లి(కారేపల్లి): ఎప్పటికైనా పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, అధికారం, ధనార్జనే ధ్యేయంగా పాలకులు అనాలోచితంగా చేస్తున్న మోసపూరిత హామీల వలలో పడొద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. గురువారం కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన పార్టీ సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు తల్లి కాంతమ్మ మృతిచెందగా ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. నాయకులు బొంతు రాంబాబు, బి.హైమావతి, దుగ్గికృష్ణ, భూక్యా వీరభద్రం, చలమల విఠల్‌రావు, కొండెబోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ, అంబటి శ్రీనివాసరెడ్డి, బాధావత్ శ్రీనివాస్, కుంట ఉపేందర్, కుందనపల్లి ఉపేందర్, వజ్జా రామారావు, సకినాల శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, ముత్తయ్య, రామనాథం, మెరుగు రమణ పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో గురువారం పలు కార్యక్రమాల్లో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణంలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధువరులను ఆశీర్వదించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బ్రహ్మయ్య, రైతు సమన్వ సమితి మండల సభ్యులు మారగాని పద్మారావు, మాజీ ఎంపీపీ కవితారాణి, నాయకులు తాళ్లూరి సత్యనారాయణ, సామేల్, కుండా శ్రీనివాసరావు, వాకదాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తృణధాన్యాలతో ఆరోగ్యం

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల కేజీబీఎస్‌లో గురువారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ 2023 మిల్లెట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ మణి సిరిధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థినీలకు వివరించారు. ఆహారంలో తృణ ధాన్యాలను తప్పని సరిచేసుకుంటే ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్ మనశ్విని, ఉష, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

తిరుమలాయపాలెం: మండలంలోని మహ్మదాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కటకం హన్మంతరావు దంపతులు వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. అంగన్‌వాడీ కార్యకర్త శ్వేత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు..



మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

కూసుమంచి: ఉద్యమ నాయకుడికి అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ మాటలను ప్రజలు మరోమారు నమ్మి మోసపోవద్దని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని ఎర్రగడ్డ తండాలో గురువారం రాత్రి నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో గిరిజన బిడ్డలు అమరులు కాగా, రాష్ట్రం ఏర్పడ్డాక కూడా గిరిజన బిడ్డలే మోసపోయారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి, నాయకులు మేక సంతోష్‌రెడ్డి, బజ్జూరి మల్లారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి పెద్దపీట

ఖమ్మం మామిళ్లగూడెం: ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, జేఏసీ కమిటీ సభ్యులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఖమ్మం జిలా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో తెలంగాణలో మత్స్య అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకటనర్సయ్య, పగడాల మల్లేశ్, నర్ర శ్రీనివాస్, శేషయ్య, అక్కినేని కోటయ్య, జానకిరాముము, ఉపేంద్ర, మల్లయ్య పాల్గొన్నారు.

చకచకా ఆర్చి నిర్మాణం



ఖమ్మంఅర్బన్: నగరంలోని పదో డివిజన్ చైతన్యనగర్ కాలనీ ఆర్చీ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మూడు నెలలు క్రితం ఆర్చీ నిర్మాణానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఇప్పటికే కట్టడం పనులు పూర్తి కాగా, అలంకరణ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రారంభిస్తామని కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు తెలిపారు.

సాయిబాబా మందిర వార్షికోత్సవం



నగర సంకీర్తనకు బయలుదేరిన భక్తబృందం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని గాంధీచౌక్‌లో ఉన్న వరప్రదాత శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబావారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయ కర్త రేగల అనిల్‌కుమార్ భక్తులనుద్దేశించి ప్రత్యేక సందేశాన్నిచ్చారు. అతిథులుగా పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, భోగ శ్రీనివాస్, నారాయణ స్వామి, సిద్ధాంతి రామడుగు నరసింహాచారి తదితరులను మందిర కమిటీ ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, మందిర కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవనిలా సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

కామేపల్లి(కారేపల్లి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రవేశపెట్టిన సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ పథకాలు వ్యాధిగ్రస్తులకు సంజీవనిలా మారాయని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియానాయక్ అన్నారు. గురువరం కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బి.కిషన్ కుమార్తె, బి.దీపికకు రూ.2.5లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకంతో పాటు, సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీలకు నిధులు కేటాయిస్తూ సీఎం కేసీఆర్ ప్రాణదాతగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



గోళ్లపాడు చానల్‌పై పర్యటిస్తున్న ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: పార్కుల నిర్మాణ పనులు తుది దశకు చేరాయని, మిగిలిన కొద్దిపాటి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా గురువారం గోళ్లపాడు చానల్‌పై నిర్మిస్తున్న పార్కులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ధరణి, ఏఈలు సతీష్, శోభన్‌బాబు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

శిక్షణ అంశాలను ఆచరణలో పెట్టండి



మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేటర్లకు ఏర్పాటు చేసిన అవగాహన తరగతుల్లో బోధించే అంశాలను ఆచరణలో పెట్టాలని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని టీటీడీసీలో సీడీఎంఏ ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు రెండు రోజుల అవగాహన తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఖమ్మం అభివృద్ధిని పక్క రాష్ట్రాల వారు చూసి వెళ్లారని, ఖమ్మం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలు సుభిక్షం

తిరుమలాయపాలెం: దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అంది ప్రజలు సుభిక్షంగా ఉంటారని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని పైనంపల్లి గ్రామంలో హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా జెండా ఆవిష్కరణ చేసి ప్రజలను కలిసి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని రైతాంగ రుణమాఫీ, డబుల్‌బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, దళితులకు భూమి అమలు కావడం లేదని ఆరోపించారు.

జప్తులు నిలపకుంటే ఆందోళన చేస్తాం



మాట్లాడుతున్న బచ్చలకూరి నాగరాజు

నేలకొండపల్లి: డీసీసీబీ ఆధ్వర్యంలో చేస్తున్న బలవంతపు జప్తులు వెంటనే నిలిపివేయకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు హెచ్చరించారు. మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా బాబులకు కోట్ల రూపాయలు ఇచ్చి, వసూలు చేయలేని అధికారులు, పేదలపై ప్రతాపం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీసీసీబీ అధికారుల తీరు మారకుంటే బ్రాంచి ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వెంటనే జేఎల్‌జీ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, శ్రీనాథ్, వీరబాబు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ మినీజాతర

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లిలో సమ్మక్క సారలమ్మ మినీ జాతర సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం సమక్క తల్లిని గద్దెలమీద ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారు వన ప్రవేశం, అన్నదానం ఉంటుందని ఉత్సవ గ్రామ కమిటీ వారు తెలిపారు. పూజారి యాడారి గురువమ్మ సమక్షంలో పూజలు నిర్వహించారు.

హాస్టల్‌లో అధికారుల తనిఖీ



ఆహార పదార్థాలను తనిఖీ చేస్తున్న అధికారి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని గిరిజన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను జిల్లా గెజిటెడ్ ఆహార తనిఖీ అధికారి ఆర్.కిరణ్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని ఆహార పదార్థాలు, సరుకులను పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. పరిశుభ్రత, ఆహార నాణ్యతపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

టాలెంట్ టెస్టులతో నైపుణ్యాల వెలికితీత



ప్రశ్నాపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడతాయని ప్రముఖ విద్యావేత్త, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు అన్నారు. గురువారం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు చింతల రమేష్, తుడుం ప్రవీణ్, సంగీత, శ్రీలత, మౌనిక, శ్రావ్య పాల్గొన్నారు.

మహాశ్రీచక్రపీఠం ప్రతిష్ఠ

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని సారథినగర్ ఎంబీ గార్డెన్స్ వద్ద ఉన్న మహానందీశ్వర సహిత ఉమామహేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా గురువారం మహాశ్రీచక్రపీఠంను ప్రతిష్ఠించారు. 11 కోట్ల సార్లు రుద్రజపం చేసేందుకు ఈ పీఠాన్ని ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు బ్రహ్మశ్రీ సత్తెనపల్లి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆరునెలలలో పది వేల మందితో ఈ జపాన్ని పూర్తి చేస్తామన్నారు. మహాశ్రీచక్రపీఠం ప్రతిష్ఠ కార్యక్రమంలో విశ్వజ్యోతిర్లింగ పీఠాధిపతి రామడుగు నరసింహాచార్యుల దంపతులు తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

మరమ్మతులు చేసేదెవరు ?



ఖమ్మం నగరంలోని పలుచోట్ల డ్రెయినేజీలు, రోడ్లు, కల్వర్టు స్లాబ్‌లు ఆధునీకరించడంతో పాటు అవసరమైన చోట కొత్తవి నిర్మిస్తున్నారు. కానీ ఇంకొన్ని చోట్ల డ్రెయినేజీపై సాబ్‌లు పగిలిపోయి వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. నగరంలోని బ్యాంక్ కాలనీ నుండి బైపాస్ రోడ్డుకు వెళ్లే దారిలో డ్రెయినేజీపై నిర్మించిన స్లాబ్ పగిలిపోయి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కేఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు చూసి కూడా మరమ్మతులపై దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. - ఖమ్మం మయూరిసెంటర్

ప్రశ్నించాల్సిన అధికారి : రంగారావు, డీఈ, కేఎంసీ
సెల్ నంబర్ : 79012 98205